**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 364 శుక్రవారం, మార్చి 29, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2


## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్ అరెస్ట్



బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం సాయంత్రం చెంగిచెర్లకు వెళతానని ఆయన ప్రకటించారు. అయితే అక్కడకు వెళ్లనిచ్చేది లేదంటూ పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హెూలీ పండుగ నాడు చెంగిచెర్లలో ఓ వర్గం వారు చేసిన దాడిలో మహిళలు, యువకులు గాయపడ్డారు. గాయపడ్డ వారిని పరామర్శించేందుకు వెళ్తానని రాజాసింగ్ చెప్పడంతో పోలీసులు అనుమతివ్వలేదు. ఈ ఘటనలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు. దాడికి గురైన వారిపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. చెంగిచెర్లకు వెళ్లి బాధితులను పరామర్శిస్తామంటే పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటి? అని నిలదీశారు. ఎనిమిదో నిజాం కేసీఆర్ హయాంలో... ఇప్పుడు రేవంత్ రెడ్డి హయాంలో కూడా హిందువులపై దాడి జరుగుతోందని మండిపడ్డారు. హిందువులపై అకారణంగా దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్లనీయరా? అని నిలదీశారు. గాయపడిన మహిళలకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు**

**జిల్లా, డివిజన్, నియోజకవర్గ కేంద్రాల్లో 10 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

**బ్యాలెట్ పద్ధతిలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటా శాసనమండలి ఉప ఎన్నిక జరుగుతోంది. జిల్లా, డివిజన్, నియోజకవర్గ కేంద్రాల్లో మొత్తం 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఓటింగ్ బ్యాలెట్ పద్ధతిలో జరుగుతోంది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగియనుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1439 మంది ఓటర్లు ఉన్నారు. జెడ్పీటీసీలు 83, ఎంపీటీసీలు 888, మున్సిపల్ కౌన్సిలర్లు, 449, ఎక్స్‌అఫిషియో సభ్యులు 19 మంది ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బీఆర్ఎస్‌కు 840 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల బలం ఉంది. కాంగ్రెస్‌కు 450 మంది బలం ఉంది. బీజేపీ, ఇతరులు కలిసి 100 మంది వరకు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో ఉన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమాలో భేటీ అయిన రేవంత్**

**అనంతరం మర్యాదపూర్వక భేటీ**

**రాజేంద్రనగర్‌లో హైకోర్టు నూతన భవన నిర్మాణ పనులకు జస్టిస్ చంద్రచూడ్ శంకుస్థాపన**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమాలో ఉన్న ఆయనను కలిసిన రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో వంద ఎకరాల్లో నిర్మించనున్న నూతన హైకోర్టుకు సంబంధించి ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో వంద ఎకరాల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు నిర్మాణ పనులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ ఎస్వీ భట్టి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో 32 జిల్లా కోర్టులకు ఈ-సేవా కేంద్రాలను ఆన్‌లైన్ ద్వారా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రారంభించారు.



## పేదల తలరాతలు మార్చే ఎన్నికలివి : సీఎం వైఎస్ జగన్

నంద్యాల : వైఎస్సార్‌సీపీ 58నెలల పాలనలో గ్రామాల రూపురేఖలు సమూలంగా మారిపోయాయని, ఈ ఎన్నికలు పేదల తలరాతలను మార్చే ఎన్నికలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఇవాళ మన ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు మారాయి. సర్కారు స్కూళ్లలో డిజిటల్ బోధన వచ్చింది. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశాం. వైఎస్సార్ ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి గ్రామాన్ని జల్లెడ పడుతూ పేదవాడికి ఆరోగ్య పరీక్షలుతోపాటు మందులు కావాలన్నా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నాం' అని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలను అందజేస్తున్నామన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఆళ్లగడ్డలోని రాత్రి బస ప్రాంతం నుంచి గురువారం ఉదయం మొదలైంది. అక్కడి నుంచి సీఎం జగన్ ఉదయం 11 గంటల సమయంలో ఎర్రగుంట్ల గ్రామానికి చేరుకుని రైతులు, వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని మాట్లాడారు. ప్రతి అక్కచెల్లెమ్మ తమ సొంత కాళ్లమీద నిలబడేలా రుణాలు, ప్రభుత్వ పరంగా తోడ్పాటు అందిస్తున్నాం. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ దిశ యాప్ తీసుకొచ్చాం. ఆపదలో ఉన్న అక్కచెల్లెమ్మలను నిమిషాల వ్యవధిలో ఆదుకుంటున్నాం. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేశామని గొప్పలు చెప్పుకునే వారు ఏ రోజూ కనీసం ఆలోచన చేయని విధంగా మీ బిడ్డ ఈ 58 నెలల వ్యవధిలో గొప్ప మార్పులు తెచ్చాడు. వ్యవస్థల్లో చోటు చేసుకున్న విప్లవాత్మక మార్పులను గమనించండి. ఈ మార్పు కొనసాగడం ఎంత అవసరమో ఆలోచన చేయండి. దేవుడి దయవల్ల ఇంత మంచి చేయగలిగాం. వ్యవస్థను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు మీరు సలహాలు ఇవ్వవచ్చు.

## జగన్‌కు సపోర్ట్ చేస్తారా? సునీతకు సపోర్ట్ చేస్తారా?: చంద్రబాబు

**కదిరిలో ప్రజాగళం సభ**

**నిన్న వైఎస్ సమాధి సాక్షిగా జగన్ అబద్ధాలు చెప్పాడని విమర్శలు**

**జగన్ నిన్న నంగనాచిలా మాట్లాడాడని వ్యాఖ్యలు**

**హత్య చేసిన వారిని శిక్షించడానికి మీరు సిద్ధమా అంటూ సీఎం జగన్ కు సవాల్**



టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. బాబాయ్ ని చంపింది ఎవరు? అంటూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ముద్దాయి అవినాశ్ రెడ్డిని పక్కన పెట్టుకుని, వైఎస్సార్ సమాధి సాక్షిగా జగన్ అబద్ధాలు చెప్పారని విమర్శించారు. తనకు న్యాయం చేయాలని సునీత కోరుతున్నారు... ఓ ఆడబిడ్డ ఆవేదన విన్నారు కదా... జగన్ కు సపోర్ట్ చేస్తారా? సునీతకు సపోర్ట్ చేస్తారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. "హత్యా రాజకీయాలు కరెక్ట్ కాదని చెబుతున్నాం. నిన్న నంగనాచిలా మాట్లాడాడు. ఇప్పుడు మనం కదిరిలో ఉన్నాం... పక్కనే పులివెందుల ఉంది. పులివెందులలో గొడ్డలివేటు వేస్తే కదిరికి వినిపిస్తుందా, లేదా? ఆ గొడ్డలి ఇక్కడే తయారైందని వార్తలు వచ్చాయి. నిన్న చెబుతున్నాడు... కలియుగంలో నాపై ఆరోపణలు చేస్తున్నారు, నాకేమీ అర్థం కావడంలేదు, మా చిన్నాన్నను చంపేశారు అంటూ మళ్లీ మొదటికొచ్చాడు డ్రామారాయుడు, కరకట్ట కమలహాసన్. బాబాయ్ ని చంపింది ఎవరో ఇక్కడున్న వాళ్లందరికీ తెలుసు. కానీ జగన్ ఏమంటున్నాడో తెలుసా... బాబాయ్ ని చంపింది ఎవరో దేవుడికే తెలుసు, నేను ఏ తప్పు చేయలేదు అని చెబుతున్నాడు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కావాలా? ఇవాళ తెలంగాణ హైకోర్టు వద్ద వివేకా కుమార్తె సునీత మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఇవాళ ఆమె జగన్ కు కొన్ని ప్రశ్నలు సంధించింది. ఆమె ఆవేదన విన్న తర్వాత మనసున్న వాళ్లు ఏంచేస్తారు? ఇలాంటి నేరాలు ఘోరాలు చేసి, మళ్లీ ఆ నేరాలను మనపై నెట్టాలనుకుంటున్నాడు. హత్యారాజకీయాలపై ప్రజలకు ఈ ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఎవరు హత్య చేసినా శిక్షించాలి... దానికి మీరు సిద్ధమా?" అంటూ చంద్రబాబు సీఎం జగన్ కు సవాల్ విసిరారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఇవాళ కదిరి పర్యటన సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కదిరి ఎస్ఆర్ఎస్ఎన్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో చంద్రబాబు ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు.

## కస్టడీ ముగియడంతో కోర్టుకు కేజ్రీవాల్



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రిమాండ్ ముగియడంతో ఈడీ గురువారం ఆయనను కోర్టులో హాజరుపరిచింది. ఢిల్లీ మద్యం కుంభకోణంకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆయనను అరెస్ట్ చేసిన ఈడీ ఈరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చింది. కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టిన ఈడీ మరో వారం రోజుల పాటు కస్టడీని కోరింది. ఆయన స్టేట్‌మెంట్ రికార్డ్ చేశామని, తప్పించుకునే సమాధానాలు చెబుతున్నారని కోర్టుకు తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ గోవా ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి కేజ్రీవాల్‌ను ప్రశ్నించాల్సి ఉందని తెలిపింది. కేజ్రీవాల్ తన డిజిటల్ డేటాకు సంబంధించిన పాస్‌వర్డ్స్ ఇవ్వడం లేదని కోర్టుకు తెలిపింది. పంజాబ్ ఎక్సైజ్ అధికారులకూ నోటీసులు ఇచ్చామని తెలిపింది. కేజ్రీవాల్‌ను కోర్టుకు తీసుకు వచ్చిన నేపథ్యంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. కేజ్రీవాల్‌కు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరడంతో అనుమతించింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ న్యాయస్థానాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ కేసు గత రెండేళ్లుగా కొనసాగుతోందని, తనను అరెస్ట్ చేశారు... కానీ తనపై ఇప్పటి వరకు ఆధారాలు చూపించలేదన్నారు. ఇప్పటి వరకు 31,000 పేజీల రిపోర్ట్‌ను కోర్టుకు సమర్పించారని, స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రిని కాబట్టి తన వద్దకు ఎంతోమంది వస్తుంటారని తెలిపారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి తన ఫ్యామిలీ ట్రస్ట్ స్థాపన కోసం తనను కలవడానికి వచ్చారని తెలిపారు. కేసు విచారణ ముందుకు సాగుతున్న కొద్దీ ఎక్కడి వరకు వచ్చింది? అసలు ఇందులోని రూ.100 కోట్లు ఏమయ్యాయి? అని ఇప్పటి వరకు తెలియరాలేదన్నారు.



## బెల్టు షాపుపై దాడి చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు

ఎల్కతుర్తి మార్చి 28 జన సముద్రం న్యూస్,ఎల్కతుర్తి మండలం ఆరెపల్లి గ్రామంలో ఎలక్షన్ కోడ్ వచ్చిన కానీ ఎప్పటిలాగే బెల్ట్ షాప్ లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని తెలిసి బెల్టు షాపుపై దాడి చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు పదివేల ఎనిమిది వందల విలువ చేసే మద్యం సీసాలు సీజ్ చేసి ఎలిగేటి రమేష్ పై కేసు నమోదు చేశారు ఈ ఎలక్షన్లు పూర్తి అయ్యేవరకు మండలంలో అక్రమంగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు



## నూతన గ్రామ కమిటీ ఎన్నిక

జనసముద్రం న్యూస్ గాంధారి 28

గాంధారి మండలంరామలక్ష్మణ పల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీ నియమించడం జరిగింది ఇందులో భాగంగా గాంధారి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, మైనార్టీ సేల్స్ అధ్యక్షుడు మద్దర్ బాయ్, యూత్ అధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు బండారి పరమేష్, జిల్లా సెక్రెటరీ లైన్ రమేష్, ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది రామలక్ష్మణ పల్లి విలేజ్ అధ్యక్షులుగా కొండని రవీందర్, ఉపాధ్యక్షులుగా గొల్ల రాజు, యూత్ అధ్యక్షులుగా గణేష్, ఉపాధ్యక్షులుగా లాకావత్ రవి,ని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూర్తి ఎల్లారెడ్డి షేక్ అస్లాం భాయ్ మాజీ అధ్యక్షుడు లాండే బాబురావు ముదాం సాయిరాం లక్ష్మణరావు ఇసంతపురం సంతోష్ రమేష్ మైపాల్ దేమే రాజశేఖర్ వడ్డే పోచయ్య బాల నాయక్ ప్రకాష్ నాయక్ చాకలి రాజు గంగారం హాజీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## విద్యార్థులకు నోట్ బుక్కులు,పరీక్ష ప్యాడ్ లు పంపిణి ప్రజా సేవలో లయన్స్ మిత్ర క్లబ్ దేవర కొండ వారు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి:28320ఇ పి ఎం జే ఎఫ్ లయన్ కే.వి. ప్రసాద్ డిసి సహకారంతో నోటుబుక్స్, పరీక్ష ప్యాడ్స్ పంపిణి లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర సారధ్యములో లయన్ పి ఎమ్ జే ఎఫ్ లయన్ కే.వి .ప్రసాద్ డి సీ నల్గొండ సహకారంతో దేవరకొండ సంజయ్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, నోట్ బుక్స్ లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లయన్ అంకం చంద్రమౌళి, లయన్ కూరెళ్ల కృష్ణాచారి, మాకం మహేష్ సారధ్యములో సంజయ్ కాలనీ కౌన్సిలర్ అంకూరి ప్రదీప్, ప్రధానోపాధ్యాయులు అంకూరి రాములు సమక్షంలో విద్యార్థులకు బుక్స్, పరీక్ష ప్యాడ్స్ పంపిణి చేయడం జరిగినది. కౌన్సిలర్, ప్రధానో పాధ్యాయులు ప్రదీప్, రాములు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర కార్యవర్గం,మా గురువు లయన్ అంకం చంద్రమౌళి మా పాఠశాల ఎన్నుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ మిత్ర సభ్యులు లయన్ చిలుకూరి వెంకటేశ్వర్లు, లయన్ వెంకటేశ్వర్లు,సహా ఉపాధ్యాయులు పావని స్థానికులు పాలుగోన్నారు.



## పెంచిన టెట్ పరీక్ష ఫీజును ప్రభుత్వం తగ్గించాలి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 మార్చి.పి.డి.యస్.యు. "డిమాండ్"టెట్ పరీక్ష ఫీజులు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులు ఎక్కువ మొత్తంలో నష్టపోతున్నారని పి.డి.యస్.యు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఒక పేపర్ రాస్తే రూ: 200 రెండు పేపర్లు రాస్తే రూ: 300 చొప్పున పరీక్ష ఫీజు ఉండేది.కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక పేపర్ రాస్తే రూ:1000, రెండు పేపర్లు రాస్తే రూ: 2000 అధిక ఫీజు పెంచడం వలన నిరుద్యోగుల పై వ్యయ భారం పడుతుంది.గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లో వేల రూపాయల ఫీజులు కట్టి గత ప్రభుత్వ పాలకుల అసమర్ధతన వల్ల అవకతవకలు జరిగి ఆర్థికంగా నష్టపోయారు.ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగుల జీవితాలను వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడకుండా పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు లోకిని రమేష్, రాజేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన ఆత్మకూరు వైసీపీనాయకులు

### చంద్రబాబు సమక్షంలో భారీగా చేరికలు








జనసముద్రం న్యూస్ ,అనంతపురం జిల్లా, మార్చి 28:ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ తెలుగుదేశం పార్టీలో చేరికల జోష్ నెలకొంది. అధికార పార్టీ వైసీపీకి చెందిన ఆవులు మాధవ రెడ్డి ,సర్దికూటి శివారెడ్డి, చోళ సముద్రం బూసి రెడ్డి,ఆవుల పోతిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, గూలి వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు అనంతపురం జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో వారంతా పసుపు కండువా కప్పుకున్నారు.



## జీవితం జీవించడానికే ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్- డాక్టర్ పరికిపండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 28 ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణంసబ్ ఇన్స్పెక్టర్ తహర్ బాబాతో కలిసి కరపత్రాల ఆవిష్కరణ జీవితం జీవించడానికే నని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైె నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్- డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. మరిపెడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన ఆత్మహత్యల పై జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. మరిపెడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తహర్ బాబా మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడట%శీ% అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ




కార్యక్రమంలో సెకండ్ ఎస్.ఐ. గంద్ర సంతోష్ ,ఆరోగ్య మిత్ర సంస్థ సూరత్ ప్రతినిధి చలమల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, అధికారులు

### ఆయిల్ పామ్, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్ మరియు కూరగాయల తోటలను పరిశీలించారు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 28వేసవిలో ఆయిల్ పామ్, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్ మరియు కూరగాయల సాగులో రైతులు చేపట్టవలసిన జాగ్రత్త చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులు తేదీ: 28.03.2024 రోజున జిల్లా ఉద్యాన %ఙ% పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్న గారు కురవి, సీరోలు, డోర్నకల్ మరియు మహబూబాబాద్ తదితర మండలాలలోని పలు గ్రామాలలో ఆయిల్ పామ్, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్ మరియు కూరగాయల తోటలను పరిశీలించారు. వేసవిలో ఉద్యాన పంటలు చేపట్టి రైతులు లాభం పొందాలని కోరినారు. మహబూబాబాద్ జిల్లాలో 96,631 ఎకరాలలో రైతులు పలు ఉద్యాన పంటలను సాగు చేయుచున్నారు. ప్రస్తుత మార్చి, ఏప్రిల్ నెలలలో పలు ఉద్యాన పంటల సాగువలన లాభం కలుగుతుంది. ప్రస్తుతం రైతులు తీసుకోవలసిన సాంకేతిక సూచనలు మరియు సలహాలను రైతులకు తెలియజేసినారు. రైతులు ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలైన టమాట, మిర్చి, బీర, వంగ, గోరు చిక్కుడు, బెండ, ఉల్లి, బీట్ రూట్, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర పంటలతో సాగు లాభదాయకంగా ఉంటుందని వాటితో పాటు ఆధునిక పద్ధతులు అయిన ఎత్తైన మడులు, బిందు సేద్యం, మల్చింగ్ విధానం, సేంద్రియ పద్ధతులను కూడా వివరించారు. దీనివలన దిగుబడులు 30 నుంచి 40 శాతం పెరుగును అని తెలియజేసినారు. మహబూబాబాద్ జిల్లాలో రైతులు డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి రైతులు నికర ఆదాయం పొందాలని తెలియజేసినారు. రైతులకు వర్మి కంపోస్ట్, వేప పిండి, కానుగ పిండి, వేప నూనే వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో వంగ, టమాట, మిర్చి, బీర, బెండ, సొర తదితర పంటల సాగు విధానాన్ని కూడా తెలియజేసినారు. రైతులు సమీకృత వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో చేపట్టాలని తెలిపినారు. రైతులందరు రైతు ఉత్పత్తి సమాఖ్యలుగా ఏర్పడి, పంట కాలనీలను ఏర్పరుచుకొని, కూరగాయల సాగు చేసి మన జిల్లాలో స్వయం సమృద్ధి సాదించాలని విజ్ఞప్తి.(జినుగు మరియన్న)జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి,మహబూబాబాద్ జిల్లా





## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణకేంద్రంలో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు విమ్యాట్రిక్స్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ వైస్ మున్సిపల్ చైర్మెన్ కిష్టయ్య,బిఆర్ఎస్ నాయకులు రమేష్,యాట కుమార్,సురేష్, సుభాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోస్కుల శ్రీనివాస్

హుజురాబాద్ జన సముద్రం న్యూస్ మార్చ్ 28న్యాయవాదుల సంఘం కు గురువారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా గోస్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా బండి రమేష్,, ప్రధాన కార్యదర్శి గా మట్టెల తిరుపతి , లైబ్రరీ సెక్రటరీ అప్పని రాజు, కోశాధికారి గా ఎం దివ్య,సీనియర్ ఎక్సిక్యూటివ్ మెంబర్ గా పులుగు లింగారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కె.భగవాన్ రెడ్డి, సికె జేమ్స్,ఎన్. సత్యనారాయణలు తెలిపారు. మొత్తం 115 మంది ఓటర్లకు గానూ 113 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి పోటీ చేసిన గోస్కుల శ్రీనివాస్ కు 71ఓట్లు, యతిపతి అరున్ కుమార్ కు 41ఓట్లు వచ్చాయి, కాగా ఒక ఓటు చెల్లకుండా పోయింది.. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన బండి రమేష్ కు59 ఓట్లు బోనగిరి కుమారస్వామి కి 52 ఓట్లు రాగా 2 ఓట్లు చెల్లలేదు, ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన మట్టెల తిరుపతి కి 64 ఓట్లు,ఎర్రోళ్ల రమేష్ కు 45 ఓట్లు రాగా 4 ఓట్లు చెల్లకుండా పోయాయి. కోశాధికారి పదవికి పోటీచేసిన ఎం దివ్య కు 66 ఓట్లు రాగా, సిహెచ్ భానుకిరణ్ కు 44 ఓట్లు రాగా 3 ఓట్లు చెల్లకుండా పోయాయి.లైబ్రేరియన్ పదవికి పోటీచేసిన అప్పని రాజు కు 56 ఓట్లు, బత్తుల తిరుపతి కి 54 ఓట్లు రాగా 3 ఓట్లు చెల్లకుండా పోయాయి, సీనియర్ ఎక్సిక్యూటివ్ సభ్యులుగా పోటీచేసిన పులుగు లింగారెడ్డికి 65 ఓట్లు, అందె వెంకటేశ్వర రావు కు 48 ఓట్లు వచ్చాయి. కాగా సహాయ కార్యదర్శి గా పి.జ్యోత్న దేవి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ గా కల్వల సౌమిత్ర, జూనియర్ ఎక్సిక్యూటివ్ మెంబర్ గా కె.సరిత, మహిళా సభ్యురాలు గా ముశం మౌనిక గతం లోనే ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.



## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జమీలాపేట్ గ్రామ వాస్తవ్యులు తిప్పరబోయిన మల్లేష్ యాదవ్ కుమారుడు,కుమార్తె ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన తిప్పరబోయిన మైసయ్య యాదవ్,తిప్పరబోయిన వెంకటేష్ యాదవ్,నాయకులు ఎరుకల కృష్ణ గౌడ్,తంతరపల్లి భాస్కర్ గౌడ్,ఆమిదాల శ్రీధర్ గౌడ్,గొట్టముక్కల నరేందర్ రెడ్డి,జమీలాపేట్ తాజ మాజీ ఉప సర్పంచ్ తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్,పోలగాని నాగరాజు గౌడ్,పొగాకు మల్లేష్,కొలిచేలిమ బాలరాజు,గొట్టముక్కల సురేందర్ రెడ్డి,కోరిమీళ్ల రామచంద్ర రెడ్డి,జెట్టోజి బాలచారి,నడింపల్లి శివరామరాజు,మద్దసాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

### నష్టంలలో ఉన్న సొసైటీ లాభాల్లోకి

### నిధులు దుర్వినియోగం చేసిన ఎవర్ని వదలం

### సభ్యులకు మరిన్ని సేవలు అందించేలా చర్యలు

### సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

ఎల్కతుర్తి, మార్చి 28 జన సముద్రం న్యూస్, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం పాలక కమిటీ ముందుకు పోతున్నదని ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విశాల సహకార సంఘం ఆవరణంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులను ఉద్దేశించి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడిన నాడు నష్టాల్లో ఉండి కనీసం సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని తము బాధ్యతలు చేపట్టిన అనంతరం సొసైటీ కార్యక్రమాలు పెంచడంతోపాటు సొసైటీ అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టడంతో ఈనాడు నష్టాల నుండి లాభాల్లోకి వచ్చామని తెలిపారు. గత పాలకవర్గం సొసైటీ నిధులను దుర్వినియోగం చేసి సొంత లాభం కోసం సొసైటీని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అప్పుల నుండి నాలుగు సంవత్సరాలలో కోటి 50 లక్షల రూపాయలు నిలువ ఉండేలా చర్యలు తీసుకున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంఘ సభ్యులు ఎవరైనా మరణిస్తే 60 సంవత్సరాల లోపు వారికి బ్యాంకు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తుంది కానీ మరణించిన సభ్యుని కుటుంబ సభ్యులకు 5000 ఇచ్చేందుకు అనుమతి కోసం ప్రపోజల్ పంపామని తెలిపారు. సొసైటీ అభివృద్ధి కోసం రైతుల అనుబంధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందో సభ్యులు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పాలకమండలి ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేషగిరి, డైరెక్టర్లు ముప్పు మహేందర్, సమ్మయ్య, పోశయ్య, శ్రీనివాస్, లోకిని సూరయ్య, రాజిరెడ్డి, కేడీసీసీ ఎల్కతుర్తి బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

మార్చి 28 (జన సముద్రం న్యూస్ చింతపల్లి మండలం)చింతపల్లి మండలం మాల్ మరియు చింతపల్లి హెమ్మంతులపల్లి గ్రామలలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి వైస్ ఎంపీపీ యాది గౌడు మాజీ ఎంపీపీ రవి నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమాల వెంకటయ్య గౌడ్ మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెరా హరికృష్ణ ఎంపీటీసీ బీక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు




## సీనియర్ సిటిజన్స్ తో అవగాహన కార్యక్రమం:కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా స్వీప్ అవగాహన ప్రచార కార్యక్రమాలలో భాగంగా దివ్యాంగులు,సీనియర్ సిటిజన్స్ తో జరిగిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విద్యాసంస్థలు జారీ చేసే సర్టిఫికెట్లు కు భద్రత కల్పించాలి

### “టాస్” విద్యార్థుల ఆవేదన



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 మార్చి తెలంగాణ రాష్ట్రంలోని బాల కార్మికులను తగ్గించేందుకు, విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ని స్థాపించింది.“తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ” (టాస్) విద్యాసంస్థలలో 10 వ తరగతి, ఇంటర్ విద్యనభ్యసించిన విద్యార్థులకు ప్రభుత్వం పాస్ సర్టిఫికెట్లు జారీ చేసిన విషయం విధితమే. ఆయా ఓపెన్ స్కూల్ సొసైటీలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) లో చుక్కెదురైంది. దీంతో సుమారుగా 25 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు దైళమాలకు గురవుతున్నారు.వివిధ ఎంట్రన్స్ టెస్ట్ (పరీక్షలకు) అర్హత గా పరిగణించింది.యుజిసి గుర్తింపు ఉన్నప్పటికినీ సుప్రీంకోర్టు అనర్హులుగా తేల్చి చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా జారీ చేయబడిన ప్రస్తుతం పదవ తరగతి, ఇంటర్ సర్టిఫికెట్లతో ఉన్నత విద్య కూడా అభ్యసిస్తున్నారు.కూటి కోసం కోటి విద్యలు అన్నట్లుగా సుమారు 25 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు (నిరుద్యోగులు) “ఓపెన్ స్కూల్ సొసైటీ” (టాస్) ద్వారా విద్యావంతులుగా తయారయ్యారు.ఆ (టాస్) విద్యాసంస్థలకుయు.జి.సి (యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్) గుర్తింపు కూడా ఉంది.కానీ సుప్రీంకోర్టు అనర్హులుగా తేల్చి చెప్పడంతో వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా విద్యాసంస్థలు జారీ చేసే సర్టిఫికెట్లకు భద్రత నివ్వాలని అందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టాలని ఎక్కువ మొత్తంలో నిరుద్యోగులు కోరుతున్నారు.భారత రాష్ట్రపతి ఆమోదం లభించేంతవరకు కూడా అహర్నిశలు శ్రమిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల (నిరుద్యోగుల) సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అడ్వకేట్ తో సుప్రీంకోర్టులోస్పెషల్ ఛాలెంజ్ పిటిషన్ వేయాలని, రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో స్పెషల్ కమిటీ వేయాలని విద్యార్థినీ, విద్యార్థులు కోరుతున్నారు.

## రాముల వారి కళ్యాణనీకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### సంబంధిత శాఖలకు ఇచ్చిన పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

### భద్రాచలం ఆర్డీవో దామోదర్





భద్రాచలం మార్చ్ 28 (జనసముద్రం న్యూస్ ) శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ తేలు ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనుల పురోగతి ప్రతిపాదనలు త్వరితగితిన అందజేయాలి



భద్రాచలం మార్చి 28 (జనసముద్రం న్యూస్ ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనుల యొక్క పురోగతి సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ డిఇలు, ఏఈలకు ఆదేశించారు. గురువారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంజనీరింగ్ ద్వారా వివిధ రకాలైన పనుల గురించి ముందుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ తో ఖమ్మం పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి అలాగే ఇంజనీరింగ్ సంబంధించిన ఇతర పనుల గురించి ఆయన సమీక్షించి, పాఠశాలల మరమ్మత్తుల కొరకు నిధులు ఇప్పటికే కేటాయించినందున సాధ్యమైనంత తొందరగా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలలో మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే వెంటనే చేయించాలని అన్నారు. మైనర్ రిపేర్సు ఇంకా వేరే పాఠశాలల్లో ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మంకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో డీఈలు ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో స్మశాన వాటికలు, అంగన్వాడీ బిల్డింగులు, ఆశ్రమ పాఠశాల మరియు జిపిఎస్ పాఠశాల గిరిజన గ్రామాలలో సైడ్ కాలువలు, సబ్ సెంటర్ల మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించినందున వాటి యొక్క పనుల పురోగతి ఎంతవరకు పూర్తయినవి ,అలాగే సేవింగ్స్ నిధులతో పాఠశాలకు సంబంధించిన ఎక్స్ట్రా పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించి అనుమతి తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదులు మరియు కరెంటు సంబంధించిన సమస్యలు ఉండకుండా ఫ్యాన్లు, లైట్లు, సమకూర్చాలని, పాఠశాలల్లో కరెంట్ బిల్లులు ఏమైనా పెండింగ్లో ఉంటే కరెంట్ కట్ చేయకుండా చూడాలని, వేసవికాలం నడుస్తున్నందున విద్యార్థులకు కరెంటు లేకపోతే ఇబ్బందులు కలుగుతాయని అందుకు సంబంధిత ఏఈలు డీఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు అవసరమైన పనులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. మంచినీటి సమస్య ఉన్న చోట తప్పనిసరిగా ఆర్వో ప్లాంట్ లేదా హ్యాండ్ బోర్ వేయించాలని, అలాగే సబ్ సెంటర్లలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే తప్పనిసరిగా చేయించాలని, నిధులు మాత్రం వృధా కాకుండా చూడాలని అన్నారు. వచ్చేనెల 10వ తేదీ నాటికి ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన అన్ని పనులు పూర్తి కావాలని వాటికి సంబంధించిన బిల్లులు ఏప్రిల్ ఐదవ తేదీ నాటికి సమర్పించాలని, పనులు పూర్తి చేయకుండా అలాగే సంబంధించిన బిల్లులు సమర్పించని డీఈ లు ఏఈలపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు మరియు డిఇలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

### పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్ కుమార్



తుంగతుర్తి ప్రతినిధి మార్చి 28 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్లమెంట్ నాయకులు, టౌన్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గారిని అధిష్టాన ప్రకటనకు హర్షిస్తూ మిఠాయిలు పంపిణీ చేసి, విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయం తో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం అన్నారు భువనగిరి పార్లమెంట్ లో పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపు సాధిస్తామని అన్నారువచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ప్రజా సంక్షేమాలను అమలు చేస్తామని అన్నారుమోడీ దేశాన్ని పరిపాలించడంలో వైఫల్యం చెందారని అన్నారుఈ కార్యక్రమంలో..... భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి రమేష్, తడకమల్ల పరుశురాం, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి నరేష్,ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు దీప్లా నాయక్, భూక్య మధు, బానోత్ బాలు, భూక్య మల్లు తదితరులు పాల్గొన్నారు



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరినాథ్ గౌడ్ ఉపాధ్యక్షులుగా జయ గెలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 28 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ ముగిసింది.అధ్యక్షుడిగా బబ్బురి హరినాథ్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కలకుంట్ల జయ గెలుపొందారు.మొత్తం పోలైన 129 ఓట్లల్లో 61 ఓట్ల ఆధిక్యంతో హరినాథ్ గౌడ్ గెలుపొందగా 4 ఓట్ల ఆదిత్యంతో కల్వకుంట్ల జయ గెలుపొందారు.గెలుపొందిన వారికి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.గెలుపుకు సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

మార్చి 28 (జనసముద్రం న్యూస్ చింతపల్లి మండలం) చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన అనంతుల మల్లేష్ గౌడ్ సుజాత గార్ల కుమార్తె రోహిణి–నాగరాజు గౌడ్ వివాహానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## పార్టీ శ్రేణులతో భేష్ అనిపించుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చి28మల్కాజ్గిరిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని గతంలో మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.పార్టీ శ్రేణులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఏ డివిజన్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించిన అక్కడున్న నాయకులను, కార్యకర్తలను, కలుపుకుపోతున్నారని పార్టీ శ్రేణులు ఆనందపడుతున్నారు.గురువారం మల్కాజిగిరి యువ నాయకుడు గౌలికర్ దినేష్ పుట్టినరోజు సందర్భంగా బర్తడే కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ . కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాధం పరశురాంరెడ్డి, జగదీష్ , మేకల రామ్ యాదవ్,సజ్జాన్ యాదవ్ ,ఇబ్రహీం , శైలేందర్, కాసి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీజీలో ప్రపంచ నీటి దినోత్సవం

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 28నల్లగొండ జిల్లా మునుగోడు నియోజక వర్గం చండూరు, నాంపల్లి మండల కేంద్రాల్లోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో మంగళవారం ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం 2024 (శాంతి కోసం నీరు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత విలువల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1992లో మొదటిసారిగా నీటి దినోత్సవం ప్రారంభించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భిన్నమైన దీంతో నిర్వహించుకోవడం మానవైతగా మారిందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ – "శాంతి కోసం నీరు"అని తెలిపారు. నీటిని ఆధా చేయడం అందరి బాధ్యత !మన దైనందిన జీవితంలో చేసే పనులు పళ్ళు తోముకోవడం, స్థానం చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి విషయాల్లో తగినంత మీరు వినియోగించుకోవాలన్నారు. నీటిని వృధా చేయకుండా కొత్తగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. వాతావరణ మార్పులు, జనాభా పెరుగుదల లాంటి కారణాల వల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. అలా నీటి సమస్య రాకుండా ఉండాలంటే మనమంతా ఐక్యం కావాలన్నారు. విద్యార్థులచే జల ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల డైరెక్టర్ కర్నాటి నాగరాజ్, ప్రిన్సిపాల్ చుక్క రామయ్య, బందనాథం సురేష్, మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి మార్చ్ 28 లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ ఐ సి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బంది తో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పోలిసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



జన సముద్రం మార్చి 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈ ఈ , డి ఈ లు, పబ్లిక్ హెల్త్ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీలు, మరియు స్పెషల్ ఆఫీసర్లతో త్రాగునీరు మరియు పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనీటి ఎద్దటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్,మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బోర్లు, హ్యాండ్, పంపులు మోటార్లు, పైపుల లీకేజీల కు అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని నీటి సరఫరా ప్రాంతాలను ప్రతిరోజు విధిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అవసరం ఉన్న చోట బోర్ వెల్స్ అద్దె ప్రతిపాదికన ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు బల్క్ సప్లై సరిపోనియెడల సప్లై పెంచాలని మిషన్ భగీరథ అధికారులను ఆమె ఆదేశించారు.ఎస్ డి ఎఫ్ లో ప్రతిపాదించిన పనులను పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి,పూర్తి కావలసినవి, పట్టిక ద్వారా వివరాలను నమోదు చేసి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అన్ని మండలాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే త్రాగునీటి సరఫరా పై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులకు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవర కొండ పట్టణం లో విధి కుక్కల దాడి పలువురికి తీవ్రగాయాలయ్యాయి సమాచారం ఇచ్చిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:28దేవరకొండ పట్టణం లోవిధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయింది.అవి ఎప్పుడు ,ఎలా దాడి చేస్తాయో అని ప్రజలు భయ భ్రాంతులు అవుతున్నారు.మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు పట్టించు కోవడం లేదు వాసవి బజార్లో బుధవారం సాయంత్రం వీధి కుక్క పలువురిని గాయపరిచింది. కర్నాటి పద్మ, జల్లా హరీశ్, శీల శ్వేత, పద్మావతి, పవన్తో పాటు నలుగురు చిన్నారులను కుక్క కరిచిందని బాధితులు తెలిపారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీల రవికుమార్ తెలిపారు.



## జాతీయ రహదారి పై కంకర పట్టించుకునే నాథుడే లేడు వాహన దారులకు తిప్పలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి:28దేవరకొండ పట్టణం పరిధిలో కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై కంకర రాళ్లు పడి ఉన్నా పట్టించుకునే వారు లేరని స్థానికులు తెలిపారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే రోడ్డుపై భారీ వాహనాల్లో కంకర తరలించడంతో రోడ్డు మీద పడుతున్నాయని దీని వల్ల రోడ్డు మీద వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వాహనాలు అదుపుతప్పి కిందపడుతున్నాయని, వెంటనే జాతీయ రహదారిపై కంకరను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని వాహన దారులు కోరుతున్నారు.



## రాజంపేట పట్టణంలో S G N HOSPITAL... ప్రారంభోత్సవం ఆహ్వానం మేరకు విచ్చేసిన "టిడిపి యువ నాయకుడు... "ముక్కసాయి వికాస్ రెడ్డి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:– మార్చ్ 28 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర శవన గుండయ్య నాయుడు ఆహ్వానమేరా SGN HOSPITAL నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి గారి తనయుడు టిడిపి యువ నాయకుడు "సాయి వికాస్ రెడ్డి"...ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ నిఖిల్ చక్రవర్తి, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ కే భవ్య, ఫిజియోథెరపీ డాక్టర్ శివ నారాయణ, ల్యాబ్ మహేష్, హాస్పిటల్ మేనేజర్ తేజ, నారపురెడ్డి రాజారెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ అర్వ శ్రీధర్, సాలవ రవణ రాజు,పొలసాని కిరణ్ కుమార్, పోలిన శివయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు,



## 18వ వార్డు లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు బుధవారం "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం పట్టణంలోని 18వ వార్డులో జరిగినది.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ,యేనుముల కేశవరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యగంటి మల్లికార్జునరావు,89, బూత్ ఇంచార్జ్ దాసరయ్య,యూనిట్ ఇంచార్జ్మాచర్ల వాసు,పేరువాల పుల్లారావు,మంజుల అంజి,కొమర ఈశ్వర్,మేకనబోయిన శ్రీనివాసరావు ,శ్రీరామ్, నాగ బ్రహ్మచారి,బొబ్బి శ్రీను, ఎక్స్ కౌన్సిలర్లు తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 28, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలో ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలుచిరుమామిళ్ల మధుబాబు ఆధ్వర్యంలో 22వ వార్డు మాజీకౌన్సిలర్జితిరుమల అనసూయమ్మవారి భర్త ఆంజనేయులుమరియు వడ్డెర కులానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి కృష్ణదేవరాయలు టీడీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు,కుర్రి శివారెడ్డి, బండ్ల శ్రీను మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కారంపూడి మండలం లో జూలకంటి సుడిగాలి పర్యటన

జనసముద్రంన్యూస్ మార్చి 28, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

మాచర్ల నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కారంపూడి మండలం లోని కాచవరం,భట్టువారిపల్లె,ఇనపరాజుపల్లె,గాదెవారిపల్లె గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో ప్రజలకు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మ రెడ్డికి బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 17,18 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాల కు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన భద్రాచలం ఆర్డీవో



జనసముద్రం మార్చి 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో%ఎ% డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ తేలు ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బాలుడు అప్పగింత

జనసముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి మార్చి28,

తప్పిపోయిన బాలుడిని తాండూర్ పోలీసులు ఆ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. పూర్తి వివరాల్లోకి వెళితే తాండూరు మండలంలోని అచలాపూర్ గ్రామంలో గురువారం రోజున మధ్యాహ్న సమయంలో ఒక బాలుడు తప్పిపోయి రోడ్డుకు రావడంతో ఏడుస్తూ ఉన్న బాబును చూసి నాగేశ్వరరావు అనే పోస్ట్ మ్యాన్ డయల్ 100 పోలీసులకు సమాచారం ఇవ్వగా కానిస్టేబుల్ సంతోష్ హుటాహుటిన సుమారు 12 కిలోమీటర్లు ప్రయాణించి గ్రామానికి చేరుకొని వివరాలు సేకరించి ఈ బాలుడు చత్తీస్గఢ్ కు చెందిన రాజేష్ కుమార్ అనే వ్యక్తి కుమారుడిగా గుర్తించారు. కానిస్టేబుల్ సంతోష్ మాట్లాడుతూ అచలాపూర్ గ్రామానికి మేస్త్రి పనిమీద వచ్చి నివాసముంటున్నాడని బాలుడి తల్లిదండ్రులకు అప్పగించా మన్నారు. మీ మీ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీస్ మీ ముందు వాలిపోతారని వారన్నారు.

# ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం సి-విజిల్.. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 28 ఎంసీసీ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు... డబ్బు, మద్యం పంపిణీ,తదితర వాటిపైన ఘటనలు చిత్రీకరించి యాప్ ద్వారా పంపాలి.ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు..ఏలూరు,మార్చి,28:ఎన్నికల సందర్భంగా జరిగే ఆక్రమాలు నిరోధించడానికి ప్రజలు పాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేందుకు పంపే హెచ్చరికలే సి-విజిల్ అని సి-విజిల్ జిల్లా నోడల్ అధికారి ఎన్.ఎస్. కృపావరం పేర్కొన్నారు. ఇంతవరకు జిల్లాలో సి-విజిల్ కింద 77 పిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో సి విజిల్ ద్వారా అందే పిర్యాదుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారు ప్రతి రోజూ అధికారులతో సమీక్షిస్తూ పిర్యాదులు సకాలంలో పరిష్కరించేందుకు దిశ నిర్దేశం చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ), విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టడాన్ని నిరోధించడానికి భారత ఎన్నికల కమిషన్ ప్రజల చేతికిచ్చిన బ్రహ్మాస్త్రం సి-విజిల్ అని చెప్పారు. సి విజిల్ ద్వారా ప్రజలు బాధ్య తాయుతంగా వ్యవహరిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాల్సిన ఆవశ్యకత ఉందని కమిషన్ పేర్కొంది. డౌన్లోడ్ ఇలా...సివిజిల్ అనేది యూజర్ ఫ్రెండ్లీ అప్లికేషన్. దీనిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి లేదా %ష్ట్రజూం://ఎజఱస్త్రఱశ్రీ. వఎఱ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఎన్నికల నిర్వహణ క్రమంలో జరిగే అక్రమాలను ఆపటానికి, ఫిర్యాదు చేసేందుకు ఈసీఐ, సీఈఓ, డీఈఓ, ఆర్ ఒ ల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. అక్రమాలను రికార్డు చేసి పంపాలి. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను ఆండ్రాయిడ్ ఫోన్ లో రికార్డు చేసి 'సివిజిల్' యాప్ ద్వారా పంపాలన్నారు. కచ్చితమైన ప్రాంతం గుర్తించేందుకు ఇందులో జీఐఎస్, జీపీఎస్ విధానం కూడా ఉంటుంది. నావిగేషన్ సౌకర్యం ఉంటుంది : సి-విజిల్ ద్వారా పంపిన సమాచారం ఈసీఐ,సీఈఓ, డీఈఓ, జిల్లా కంట్రోల్ సెల్ కు చేరగానే,క్షేత్రస్థాయి ఎంసీసీ బృందాలను అప్రమత్తం చేస్తారు. అక్రమాలు జరిగాయన్న ప్రదేశానికి క్షేత్ర స్థాయి బృందాలు కచ్చితంగా చేరుకోవడానికి నావి గేషన్ సౌకర్యం ఉంటుంది.. ఐడీ నంబరు ఇస్తారు. ఫిర్యాదుదారు పంపిన ఫిర్యాదు రిజిస్టర్ కావాలని కోరుకుంటే వారికో ఐడీ నంబరు ఇస్తారు. అయితే చిరునామా ఇవ్వని వారు చేసే ఫిర్యాదులకు ఐడీ నంబర్ ఉత్పత్తి కాదు. సివిజిల్ వినియోగించే వారు ఎంసీసీ లేదా వ్యయానికి సంబంధించిన సమాచారమే పంపాలి. ఆధారాలతో ఫిర్యాదు..డబ్బులు, మద్యం, ఇతరత్ర వస్తువుల పంపిణీ, ఎం సీసీ ఫిర్యాదులు పంపడానికి సీ-విజిల్ వేగవం తమైన విధానం. సి-విజిల్ యాప్ ద్వారా ఆధారాలతో సహా ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. 5 నిమిషాల్లో పంపాలి... ఇప్పటికే స్టోర్ చేసిన మెసేజ్లు, గతంలో తీసినవీడియోలు, ఫొటోలు వంటివి సి-విజిల్ ద్వారా పంపే ఆవకాశం లేదు. గ్యాలరీ, మెమోరీస్ నుంచి పంపించే అవకాశం లేదు. సి-విజిల్ యాప్ ద్వారా తీసిన సమాచారాన్ని అదే స్మార్ట్ ఫోన్ నుంచి 5నిమిషాల్లో పంపాలి. ఫిర్యాదు కచ్చితమైనది అయి ఉండాలి. ఖాతా క్రియేషన్ ఇలా... భారత ఎన్నికల కమిషన్ సి-విజిల్ అకౌంట్ క్రియేట్ చేసి సీఈఓకు పంపుతారు. సీఈఓకు ఓటీపీ వస్తుంది. సీఈఓ యూజ్ లాగ్ చేసుకుని పర్యవేక్షకులకు అకౌంట్ క్రియేట్ చేస్తారు. సీఈఓనే డీఈఓలకు, ఆర్ ఓ లకు అకౌంట్ క్రియేట్ చేస్తారు. వారికి ఓటీపీ రాగానే క్షేత్ర స్థాయి సర్వైలెన్స్ బృందాలకు అకౌంట్లు క్రియేట్ చేస్తారు. పార్లమెంట్ కు , శాసన సభకు ఒకే అకౌంట్ ఉంటుంది. ఫిర్యాదు చేయాల్సిన అంశాలు.. డబ్బు పంపిణీ, కొందరు డబ్బుకు బదులు కూపన్లు ఇస్తారు. ఫలానా చోట కూపన్లు ఇచ్చి డబ్బులు, వస్తువులు తెచ్చుకోవాలంటారు.మద్యం పంపిణీ, లిఅనుమతిలేని పోస్టర్లు, బ్యానర్ల పంపిణీ, పెయిడ్ న్యూస్, లిభయపెట్టడం, ప్రలోభపెట్టడం, లికాన్వాయ్లో అనుమతి కన్నా ఎక్కువ వాహనాలు వెళ్లడం. లిప్రభుత్వ భవనాలు, స్థలాల్లో ప్రచార సామగ్రిని ఉంచి ప్రచారం చేయడం, స్లోగన్లు రాయడం. ఓటర్లను రవాణా చేయడం. లిపోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు ప్రచారం చేయడం. ప్రచారంలో మతాన్ని ఉపయోగించడం. లిఓటింగు 48 గంటలలోపు ప్రచారం చేయడం. రాత్రి 10 గంటల తరువాత, ఉదయం 6 గంటలకు ముందు లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం. సభలు, సమావేశాలకు ప్రజలను తరలించడం. ఫిర్యాదులు ఎలా పంపాలి... అక్రమాలు జరుగుతున్న సన్నివేశాలను ఫొటో లేదా వీడియో తీయాలి. లి లొకేషన్ ఆన్ చేస్తే జీపీఎస్ యాక్టివేట్ అవుతుంది. నెట్ లేదా వైఫై ఆన్ చేయాలి. లిప్రయాణిస్తూ ఫొటోలు, వీడియోలు తీయడం వల్ల వాస్తవ ప్రదేశం రాదు. లి భవనాల లోపల, చెట్ల కింద తీయకూడదు. లి ఫొటో లేదా వీడియో తీయగానే దానంతటదే తేదీ, సమయం రికార్డవుతాయి. లిఫొటో లేదా వీడియో తీయగానే స్క్రీన్ మీద ప్రివ్యూ కనిపిస్తుంది. ఏం తీశామన్న దానిని ఒకసారి చూసి నిర్ధారించుకోవాలి. లి అది ఏ రకమైన ఆక్రమం అనేదాని కోసం డౌన్ లిస్ట్ చూడాలి. లి స్పేస్ కాలమ్ ఏ రకమైన అక్రమం అనేది క్లుప్తంగా రాయాలి. లి అప్లోడ్ చేసిన సమాచారం గురించి స్క్రీన్ మీద కన్ఫర్మేషన్ అడుగుతుంది. అప్లోడ్ చేసి సమాచారం ఒకసారి పరిశీలించుకుని కన్ఫర్మ్ చేస్తే అది ఫార్వర్డ్ అవుతుంది. లిఫార్వర్డ్ కాగానే సబ్మిట్ సక్సెస్ అని వస్తుంది. లి పంపిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకునేందుకు మెనులోకి వెళ్లి స్టేటస్ ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.



## ఎలక్షన్ కు పంచడానికి పిజర్"గూడెంలో స్టాక్ "ఉంచిన తయి లాలు ఈసీకి ఫిర్యాదు చేసిన పట్టీ పట్టనిట్టు ... వ్యవహరిస్తున్న ఎలక్షన్ ఆఫీసర్లు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్ :- మార్చి 28తిరుపతి జిల్లారేణిగుంట మండలంమరొక గోడౌన్ లో ప్రజలకు పంచేందుకు సిద్ధంగా ఉంచిన వైసీపీ సరుకువరుసగా బయట పడుతున్న వైసీపీ దాచి ఉంచిన తాయిలాలుఈసీ కి పిర్యాదు చేసిన నరసింహా యాదవ్, బొజ్జల సుధీర్ రెడ్డికన్నెత్తి కూడా చూడని రిటర్నింగ్ అధికారులు, ఈసీ అధికారులు, తదితరులుబట్టబయలు అవుతున్న ఈసీ నిర్లక్ష్యంబజీపీసీర్ గోడౌన్ లో వైసీపీ సరుకు ఇప్పటికైనా ఈసీ అధికారులు కళ్ళు తెరిచేనా? అధికారులు నిర్లక్ష్యం వైసిపి అండదండల కింద పనిచేస్తుందని ఓటర్లు ప్రజా నాయకులు విశ్లేషకులు భావిస్తున్నారు... ఈ నిర్లక్ష్యం ధోరణిలో పనిచేస్తున్న ఎటువంటి ఆఫీసర్ నైనా సస్పెండ్ కాకుండా పూర్తిగా విధి నుండి రిమూచేయాలని విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు.






## రానున్న ఎన్నికల్లో సరిహద్దు ప్రాంతాలు పొట్టి దట్టమైన చర్యలు తీసుకున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

జన సముద్రం న్యూస్ టౌన్ రిపోర్టర్ మర్చ్ 28రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ఉన్న పోలీస్ అధికారులు సరిహద్దు (బోర్డర్) మీటింగ్ ను ఈరోజు అనగా 28.03.2024 వ తేది నాడు వీడియో కాన్ఫరెన్స్ ను ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు పోలీస్ ప్రధాన పోలీస్ కార్యాలయంలో నుండి ఖమ్మం కమిషనరేట్ కమిషనర్ వారు నిర్వహించినారులిఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ల సరిహద్దు ప్రాంతాలలో ఉన్న పోలీస్ అధికారులు అందరి తో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒక రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రాలకు, ప్రాంతాలకు గంజాయి, నాటు సారా మద్యము అక్రమ రవాణాను అరికట్టే నిమిత్తముగా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అంతర్రాష్ట్ర అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ లు వద్ద 24/7 తనిఖీలు నిర్వహించే విషయాలలో ఉభయ రాష్ట్రాల యొక్క అధికారులు సమాచారాన్ని మార్పిడి చేసుకునే అంశాలపై అధికారులు ఒకరికి ఒకరు సహకరించుకునే విషయాలపై అవగాహనను కలిగి ఉండాలి అని, ఎన్నికల నియమ నిబంధనలను అమలు చేసే విషయాలు అధికారులు పరస్పర సమాచారం మార్పిడి కొరకు ఒకరిని ఒకరు సహకరించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగే లాగా అధికారులకు తగిన సలహాలు సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ గారు ఈ వీడియో కాన్ఫరెన్స్ నకు జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర గారు, పోలవరం డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ రెడ్డి గారు, నూజివీడు డిఎస్పి జి లక్ష్మయ్య గారు, సత్తుపల్లి ఏ.సి.పి.ఏ రఘు గారు చింతలపూడి సిఐ సుధాకర్ గారు జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ గారు నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ గారు సత్తుపల్లి సిఐ గారు అశ్వరావుపేట సిఐ గారు చాట్రాయి ఎస్ఐ గారు, దమ్మపేట ఎస్సై గారు అశ్వరావుపేట ఎస్సై గారు చింతలపూడి ఎస్సై గారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గర్భిణీ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టాలను ప్రతిష్టముగా అమలుపరచాలి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్వర్ రెడ్డి






జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 28 ఏలూరు, మార్చి , 28 : జిల్లాలో గర్భస్థ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టంను పటిష్టంగా అమలు చేసేందుకు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేటులోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం గర్భస్థ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టం అమలు జిల్లా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గర్భస్థ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టంను అమలు చేయని స్కానింగ్ సెంటర్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. స్కానింగ్ లో మగ బిడ్డా, ఆడ బిడ్డా అని తెలుసుకుని, ఆడ బిడ్డ అయితె అబార్షన్లు చేయించుకుంటున్నారన్నారు. దీని కారణంగా సమాజంలో ఆడపిల్ల సంఖ్య తగ్గిపోతుందన్నారు. సమాజంలో మగ ,ఆడ బిడ్డల నిష్పత్తి లో చాలా వ్యత్యాసం ఉంటుందన్నదని, ఇది చాలా ఆందోళన కలిగించే అంశమన్నారు. గర్భస్థ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టంను మరింత పటిష్టవంతంగా అమలు చేసేందుకు జిల్లాలోని ప్రతీ స్కానింగ్ సెంటర్ లపై నిఘా కెమెరాలతో 'డెకాయ్ ' ఆపరేషన్ లు నిర్వహించాలని, నిఘాలో నిబంధనలు పాటించకుండా చట్టాన్ని అతిక్రమించిన స్కానింగ్ కేంద్రాలను సీజ్ చేసి, సంబంధిత స్కానింగ్ కేంద్రాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గత మూడు నెలల్లో వివిధ ఆసుపత్రులలో 136 అబార్షన్లు జరిగాయని, ప్రతీ కేసుపై సవివరమైన ఆడిటింగ్ చేయాలన్నారు. వీటిలో సహేతుకమైన కారణాలు లేకుండా జరిగిన అబార్షన్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, ప్రతీ కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని, చట్టాన్ని అతిక్రమించి అబార్షన్లు చేసిన ఆసుపత్రులపై కేసులు నమోదు చేయాలన్నారు. స్కానింగ్ సెంటర్ లలో ఆసుపత్రుల నిర్వహిస్తూ, అబార్షన్లు చేసిన ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గర్భస్థ లింగ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టంపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు పాఠశాల స్థాయిలో వ్యాసరచన, వ్రక్తుత్వ పోటీలు నిర్వహించాలని , పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు కొత్తగా అందిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు ఉన్నవాటికి అనుమతులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ స్వరూపరాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ట, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. నాగేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ మేరీ కేథరిన్, ఐ సి డి ఎస్ పీడీ పద్మావతి, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, కమిటీ మెంబర్లు కె.బి. సీతారాం, ప్రభృతులు పాల్గొన్నారు.



## బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి....బుర్రా వెంకట సాయి


కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 28కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి అందరికి అందుబాటులో ఉండి జగనన్న తోడుగా ప్రజా రంజక పాలన అందిస్తారు అని యువ నాయకుడు బుర్రా వెంకట సాయి తెలిపారు లింగ సముద్రం మండలం పరిధిలోని మాలకొండ రాయుని పాలెం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి గారికి బంపర్ మెజారిటీ తెప్పించాలనీ ప్రచారం చేస్తూ రాష్ట్రమంతటా ఫ్యాన్ గాలి వీస్తోంది అని అన్నారు. యువ నాయకుడు బుర్రా వెంకట సాయి కి మాలకొండ రాయుని పాలెం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు ఈకార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ మండల అధ్యక్షుడు పి. తిరుపతి రెడ్డి,యంపిపి పెన్నా కృష్ణయ్య, సర్పంచి ఎంధోటి మాల్యాద్రి, వైయస్సార్ సిపి నేతలు రాచగర్ల మాలకొండయ్య, వంకాయలపాటి శ్రీను, పోతులూరయ్య,వంటేరు రామకృష్ణ,వంకా బ్రహ్మయ్య, పులిబోయిన మాలి, వంటేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## జై భారత్ నేషనల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా శివకుమార్ పొడపాటి(చక్రి)

కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 28కందుకూరు, జేడీ లక్ష్మీ నారాయణ నూతనంగా స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కందుకూరు పట్టణానికి చెందిన శివ కుమార్ పొడపాటి(చక్రి)ని ఈరోజు విశాఖపట్నం జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ మీదగా నియామకపత్రం అందజేశారు ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడు తూరాజకీయాలలో మార్పు తీసుకురావడానికి జై భారత్ నేషనల్ పార్టీ అన్నది పుట్టింది అని అన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ ముఖ్యంగా యువతరానికి పెద్దపెట్టున వాళ్లకి స్థానం ఇస్తూ, యువతరాన్ని రాజకీయాలలో, రాష్ట్ర అభివృద్ధి లో వారి పాత్రను పోషించడానికి జై భారత్ నేషనల్ పార్టీ ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా శివ కుమార్ పొడపాటి( చక్రి) ని కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్గా ఈరోజు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జై భారత్ నేషనల్ పార్టీని, పార్టీ ఆశయాలని కందుకూరు నియోజకవర్గంలోని ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీ ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉన్నారు.నేటి రాజకీయాల్లో మార్పు తీసుకుని రావడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు యువత తొట్టెంపూడి పృధ్వి, బెల్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారా హక్కు చట్టానికి సంకెళ్లు




(ఏలూరు జిల్లా, జనసముద్రంన్యూస్ మార్చి 28)ఉంగుటూరు మండలం లో సమాచారం హక్కు సంఘం ప్రతినిధి పుట్టా కుమార్ దకలు చేసిన దరఖాస్తులను కనీసం స్వీకరించిన అధికారులు.ఉంగుటూరు మండలం లో పంచాయతీ పరిధిలలో అవనితి జరిగింది అనే ఉదేశం తో మండలం లో పలు గ్రామలలో సమాచారం హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేయంగా, సెక్రటరీ లు కొందరు అందుబాటులో లెమని బదులు ఇచ్చి ఉన్నారు.మీరు లేని పక్షంలో మీ కింద స్థాయి అధికారులు అర్జీ తీసుకోవచ్చు అని చేపిన అంగీకరించని కొందరు అధికారులు.కొంత మంది అధికారులు అయితే సర్పంచ్ లకు ఫోన్ చేసి దరఖాస్తు ఆమోదించారు అని పుట్టా కుమార్ వాపోయారు.చట్టం మీద అధికారులకు అవగాహనా కలిగించాలని ప్రభుత్వం ని అయన డిమాండ్ చేస్తున్నారు.



## కైకలూరులో వైసీపీకి భారీ షాక్

### స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు భరించలేక పార్టీ వీడుతున్నా వైసీపీ సీనియర్ నాయకులు బొడ్డు నోబుల్

జనసముద్రం న్యూస్ కైకలూరు, మార్చి 25.ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో అధికార వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ సీనియర్ నాయకులు బొడ్డు నోబుల్ సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న మంత్రిని సైతం లెక్క చేయకుండా ఆయనకు ఎదురెల్లి మరీ ప్రజలకు న్యాయం చేసా, ఈ ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఒక్క పని చేయలేని పరిస్థితి వచ్చింది దానికి కారణం ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అరాచకాలు ఖండించి, వారికి అండగా నిలబడాలని ఉద్దేశంతో, నియోజకవర్గ ప్రజలు, నా అభిమానులు, కార్యకర్తల కోరిక మేరకు పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలకు మేలు చేయడం - గుడివాడ అభివృద్దే నా నినాదం: గుడివాడ కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.28.నందివాడ మండలంలో కొనసాగుతున్న రాము పర్యటనలు - రాముకు జై కొట్టిన కుదరవల్లి ప్రజానీకంపసుపు మయమైన కుదరవల్లి గ్రామ వీధులు - యువతతో కలిసి బైక్ ర్యాలీ చేపట్టిన రాము,రావి.రాము పర్యటనతో - కుదరవల్లి గ్రామంలో జాతర వాతావరణం-గజ మాలలతో రాముకు స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు.వందలాది మంది పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారంటీ, ఇంటింటికి టిడిపి కార్యక్రమాలను నిర్వహించిన రాము.మంగళ హారతులు ఇస్తు, పూల వర్షం కురిపిస్తూ వీధి వీధినా రాముకు ఘన స్వాగతం పలికిన మహిళలు, ప్రజానీకం. రాముకు విజయోస్తు అంటూ ఆశీర్వచనాలు అందచేసిన రైతులు, గ్రామ పెద్దలు.రాముని తమ ఇళ్లకు ఆహ్వానించి ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న వివిధ వర్గాల ప్రజానీకం.చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా వివిధ రూపాల్లో రాముపై తమకు ఉన్న అభిమానాన్ని చూపుతున్న ప్రజలు.తీన్మార్ డప్పు వాయిద్యాల మధ్య రాము వెంట ర్యాలీగా పాల్గొంటున్న టిడిపి -జనసేన- బిజెపి పార్టీల శ్రేణులు.వెనిగండ్ల రాము పాయింట్స్ కుదరవల్లి గ్రామస్తుల ఆదరణ, ఆప్యాయతలను జీవితంలో మర్చిపోలేను.పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చిన తనపై - ఇన్ని వేల మంది ఆత్మీయానురాగాలు చూపడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం.నా జీవితం గుడివాడ ప్రజలకు అంకితం.సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తా.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు , జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మండల టిడిపి అధ్యక్షుడుదానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు కొడాలి రామరాజు, ఉప్పల వెంకటేశ్వరరావు, అరికెపూడి రామ శాస్త్రి,డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు,కుదరవల్లి గ్రామ టిడిపి నేతలు మసిముక్కు వేణు ,గుజ్జుల మోజేష్,మీసాల వెంకటేశ్వరరావు ,గంగుల సత్తిబాబు ,తల్లిబోయిన వెంకటేశ్వరరావు,ఉంగ జాన్ ,రాజా మహేంద్ర వరకు నాగరాజు, నందివాడ మండల టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి ,సింగాల రాధాకృష్ణ , తిరుమలరెడ్డి ,మద్దాలి ఇసాక్ ,%దీ% జగన్ నాగరాజు, అందుగుల్ల యేసువాదం ,ప్రభాకర్ రెడ్డి ,రామకూరి సాల్మన్ ,తాతినేని మురళీ కృష్ణ ,యలమంచిలి సతీష్ ,రాధాకృష్ణ ,గండేపూడి ప్రసాద్ ,మెరుగుమాల లక్ష్మణరావు ,ఇంటి పరిశుద్ధ రావుఎరికిపాటి రత్న ప్రసాద్ ,రావూరి ఏడుకొండలు ,నంబూరి రాకేష్ ,సింగవరపు ప్రభాకర్, ఇమ్మిడి వినయ్,కొల్లి రమ్య, సునీత,మద్దాల సత్యానందం ,భీమవరపు శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి శివరామ ప్రసాద్,దుడ్ల ప్రదీప్,కృష్ణయ్య గొంగలమూడి ,మరడాని శ్రీనివాసరావు ,నేరుసు నాగరాజు ,పెద్దిబోయిన గిరటయ్య ,బాబుజి నగర్ ప్రతాప్,బోయిన శ్రీను,సింగరాజు సోమరాజు ,చంటి మల్ల ప్రవీణ ,బేతాళ సుబ్బారావు ,తాడిపత్రి సురేష్ బాబు, జనసేన పార్టీ నాయకులు కొదమల గంగాధర్ ,సందు పవన్ , శ్రీనివాసరావు,బుల్ల కింగ్ ,సువారి తారక రామారావు ,ఇమ్మిశెట్టి భాను,నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-గుడివాడ నాలుగవ వార్డులో విస్తృత ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే నాని**

**-వీధి వీధినా ఎమ్మెల్యే నానికు అపూర్వ స్వాగతం పలికిన ప్రజానికం**

**-కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ సాయాన్ని ప్రతి ఒక్కరికి అందించడాన్ని గర్వంగా భావిస్తున్నాం**

**-వన్ టైం సెటిల్మెంట్ ద్వారా టిడ్కో ఫ్లాట్ల రుణాలన్నీ రద్దు చేసే బాధ్యత నాది సీఎం జగన్ దని ప్రకటించిన ఎమ్మెల్యే కొడాలి నాని**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.28. గుడివాడ28:గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం రెండవ రోజుకి చేరుకున్నాయి. పట్టణంలోని నాలుగో వార్డులో ఎమ్మెల్యే నాని తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు నాలుగో వార్డు శ్రీరాంపురంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు గజ మాలలతో ఘనస్వాగతం పలికారు. శ్రీకృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని, వైసిపి నాయకులు రావులకొల్లు సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద నుండి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్రగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు వివిధ రూపాల్లో ప్రజానీకం తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. పర్యటనలో భాగంగా మార్కెట్ సెంటర్ వద్ద చిరు వ్యాపారులు ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తమ సమస్యలు తీసుకురాగా, ఎన్నికల అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వార్డులో శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం, శ్రీకృష్ణ స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అబివాదాలు చేస్తున్న చిన్నారులతో ఎమ్మెల్యే కొడాలి నాని ముచ్చటించారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. టిడ్కో లబ్ధిదారులు అభద్రతతో ఉండాల్సిన అవసరం లేదని,లబ్ధిదారులేవరు లోన్ కట్టాల్సిన అవసరం లేద..... మీ ఇంటి జోలికి ఎవరూ రారని ఎమ్మెల్యే కొడాలి నాని స్పష్టం చేశారు.20 సంవత్సరాల పేదల ఇళ్ల స్థలాల అప్పును రూపాయి కట్టించుకొని రద్దు చేసిన చరిత్ర సీఎం జగన్ దని,14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రుణం రద్దుచేసి.... పేదలకు పట్టా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్ చేశారు.2004నుండి2019 వరకు జరిగిన ఎన్నికల ప్రచారంలో మాకు ఇల్లు స్థలాలు లేవని..... మాకు పెన్షన్లు రావడంలేదని వృద్ధులు, వితంతువులు అడుగుతూ ఉండేవారని ఎమ్మెల్యే నాని అన్నారు. తాము పర్యటించిన మూడు వార్డుల్లో ఎక్కడ ఇళ్లస్థలాలు లేవని, పెన్షన్లు రావడంలేదని అడిగే వాళ్ళు ఒక్కరు కూడా లేరని ఆయన చెప్పారు.సీఎం జగన్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అర్హత ఉండి తమకు అందలేదు అని అడిగే వారు ఒక్కరు కూడా లేరని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బొట్టు నాగలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డొక్కు రాంబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, ట్రేడ్ యూనియన్ నాయకులు తులిమిల్లి యషయ్య పార్టీనాయకులు రావులకొల్లు మల్లేశ్వరరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, రావులకొల్లు హైమావతి, వెంపల అప్పారావు, వెంపటి సైమన్, షేక్ సయ్యద్,జోగా సూర్యప్రకాష్ రావు, నైననవరపు శేషుబాబు, చుండూరి శేఖర్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, అగస్త్యరాజు కృష్ణమోహన్, రమణ కుమార్, కృష్ణ కిషోర్ , వీరిశెట్టి నరసింహారావు, తోట శివాజీ,జోగా సూర్యప్రకాష్ రావు, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి,చుక్కా నాగలక్ష్మి,దారం నరసింహారావు, మొండ్రు వెంకటేశ్వరరావు, లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్, మందాడి శ్రీను, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు మహేష్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు మహేష్, కలపాల కిరణ్,గానుగుల ఆనందమురళి, అడపా పండు, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, పూడి సుధాకర్, మూడేడ్ల రామారావు,ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్,అవుల నరేంద్ర, అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, మామిళ్ల ఎలీషా,పుల్లేటికుర్తి కృష్ణ,తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,తులిమిల్లి యషయ్య వంగపండు బ్రహ్మజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, సర్దార్ బెగ్, రవి స్వీట్స్ మోహన్, ఎండి యాకూబ్,అబ్దుల్ రహీం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్,బలుసు జితేంద్ర, దేవరపల్లి కోటి, లోయ కన్నా, పసలాది శేఖర్,మచ్చా పద్మ,పెద్ద అవు,4వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మూడేడ్ల ఉమా, చుండి బాబి, వెంకటనారాయణ రెడ్డి, ద్రోణాదుల రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కొచ్చర్ల అనిల్, పొదిలి వెంకటేశ్వరరావు, కొచ్చర్ల రాధాకృష్ణ, చుండి డార్జిలింగ్, దుర్గారావు, కొఠారి జైన్,బాల, క్యాటరింగ్ బాలు,ఏల్చూరి సుబ్బారావు,రావులకొల్లు శ్రీనివాస రావు,ఏడుకొండలు,నున్న గణేష్ బాబు, దొండపాటి కృష్ణా రావు,కల్వగుంట శ్రీనివాస రావు, పరుశురాం, సురేష్,సెగ దుర్గారావు,హర నాథ్, నైనాల వెంకట్రావ్, నగిరెడ్డి దుర్గారావు,గుంటుపల్లి ప్రభాకర్, సబ్బాని రంగారావు, ముడెడ్ల శ్రీను,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి మార్చ్.28.గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్ వార్తా విని బాధతో మరణించిన యార్లగడ్డ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన నారా భువనేశ్వరి.శ్రీనివాస రావు చిత్రపటానికి నివాళులర్పించిన భువనేశ్వరి.చంద్రబాబు భరోసా పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన భువనేశ్వరి.నారా భువనేశ్వరుని చూసేందుకు భారీగా వచ్చిన గ్రామస్తులు.గ్రామస్తుల ఉద్దేశించి ప్రసంగించిన భువనేశ్వరి.నారా భువనేశ్వరి కామెంట్స్గుడివాడ ప్రజలను మా కుటుంబం ఎప్పుడు మర్చిపోదు.నందమూరి తారక రామారావును..... గెలిపించి సీఎంను చేసింది గుడివాడ నందమూరి తారక రామారావు ప్రజల కోసం చేసినట్లే..... ప్రజలు మంచి కోసం చంద్రబాబు కూడా ఎంతో చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 360 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన చంద్రబాబు.... ప్రతి ఏటా ఏడున్నర కోట్ల మంది ఆకలి తీర్చారు.ప్రతి వర్గానికి మంచి చేయాలని చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు.తనకోసం.... కుటుంబం కోసం కంటే కూడా ప్రజలకు మేలు చేయడం కోసమే చంద్రబాబు ఎక్కువ ఆలోచించేవారు.భావితరాల భవిష్యత్తు బాగుండాలని..... రాత్రి పగలు చంద్రబాబు కష్టపడ్డారు.వైసీపీ అంటేనే వినాశనం..... అమరావతి.. పోలవరం... అన్నా క్యాంటీన్లు ఇలా ప్రజల కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ప్రతి ఒక్కటి ఆపేశారు.పెట్టుబడి పెడతామంటే యువత బాగు కోసం..... పక్క రాష్ట్రాలు నమస్కారం పెట్టి మరి పరిశ్రమలను స్వాగతిస్తున్నాయి.వైసిపి బాధలు పడలేక పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు పోతున్నా..... ఉన్నవి కూడా తీసేస్తున్నారు.ఐటీ మంత్రిగా లోకేష్ అనేక ఐటీ పరిశ్రమలను.... రాష్ట్రానికి తీసుకొచ్చారు.చంద్రబాబు విజన్ 20 20 అంటే కొందరు వెకిలిగా నవ్వారు..... ఇప్పుడు ఆయన కట్టిన ఐటీ కంపెనీలు లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయి.మన కోసం ధైర్యంగా పని చేసే నాయకుడికి చేయిచ్చి ప్రోత్సహిస్తే... రాష్ట్రాన్ని మరింత ముందుకు వెళతాడు.ప్రతి ఒక్కరూ తమ తోటి వారితో కూడా టిడిపికి ఓట్లు వేయించి చంద్రబాబును గెలిపిస్తే..... మన రాష్ట్ర అభివృద్ధి..... భవిష్యత్తు తరాలు బాగుపడతాయి.